



ఠంగ్... ఠంగ్... ఠంగ్...!

అర్ధరాత్రి...

గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

బొంబాయి మహానగరం నడిబొడ్డున... ఇరవై అంతస్థుల బిల్డింగులో, పన్నెండవ నెంబరు ఫ్లాటులో... తన గదిలో... కాలు గాలిన పిల్లిలా... అట్నుంచి ఇటు - ఇట్నుంచి అటు అవిరామంగా తిరుగుతున్నాడు కృష్ణశర్మ.

అతని మనసంతా అస్తవ్యస్తంగా వుంది. ఏదీ పాలు పోవటం లేదు స్వంత గ్రామానికి ట్రంక్‌కాల్ బుక్ చేశాడు. ఇంకా కలవలేదు.

క్షణక్షణానికీ పెరిగిపోతున్న 'టెంక్షన్'తో మాటిమాటికి ఫోన్ వైపు చూస్తున్నాడు.

తెల్లారితే తండ్రి తద్దినం! ఆయన స్వర్గస్తుడై సరిగ్గా ఏడాది అయ్యింది.

మొదటిసారి సాంవత్సరీకాలు!

కృష్ణకి ఊహ తెలిసే నాటికే తల్లి గుండె జబ్బుతో మరణించింది. భార్య పోయాక రామశర్మ మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు. తల్లి తండ్రి తనే అయి కళ్ళల్లో ఒత్తులు వేసుకుని అల్లారు ముద్దుగా కృష్ణని పెంచి పెద్ద చేశాడు. ఒక్కగా నొక్క కొడుకు అని ఏ చిన్న లోటూ రానీకుండా అతి గారాబంగా పెంచి ఉన్నత విద్యావంతుడ్ని చేశాడు. కొడుకుకి "తండ్రి" అన్న మనిషి ఏంత చెయ్యగలడో అంతా చేశాడు!

తండ్రి సుశిక్షణలో, ఆరోగ్యవంతమైన వాతావరణంలో పెరిగిన కృష్ణ అనతి కాలంలోనే ఉన్నత పదవిని అలంకరించాడు.

"ఇంక వీడికి పెళ్ళిచేసి ఒక ఇంటివాడ్ని చెయ్యాలి" అన్న సంకల్పంతోవున్న రామశర్మ జ్వరపడి తలవని తలంపుగా కన్ను మూశాడు.

ఆయన మరణించి సరిగ్గా ఏడాది!

ఆ తరువాత కృష్ణ ఉద్యోగరీత్యా స్వగ్రామం ఒదిలి "పూనా" వెళ్ళాడు. ఈ మధ్యనే కొద్ది నెల్ల క్రితం బొంబాయి రావాల్సి వచ్చింది.

బొంబాయికి వచ్చినప్పట్నుంచి కంపెనీ వ్యవహారాలు తలమునకలుగావున్నాయి. వూపిరి తీసే సమయం కూడా దొరకటం లేదు. ఉన్నత పదవి మొయ్యలేని బాధ్యత అయ్యింది. పైగా వూరికి కొత్త. వచ్చి మూడు నెల్లు అవుతున్నా ఆట్టే తెలుగు కుటుంబాలుకూడా పరిచయం అవ్వలేదు.

కాని...

నిన్న ఎందుకో... ఫైల్సులో మునిగిపోయి వున్న క్షణంలో హఠాత్తుగా తండ్రి జ్ఞాపకానికి వచ్చాడు. సిక్స్‌సెన్సు తట్టి లేపినట్లు.. తెల్లారితే ఆయన సంవత్సరీకాలు అన్న విషయం కూడా మెరుపులా జ్ఞప్తికి వచ్చింది.

కంగారుగా "డైరీ" తెరిచి కాయితాలు తిరగేశాడు.

నిజమే, రేపే తద్దినం పెట్టాల్సిన రోజు!

కృష్ణ గుండె గతుక్కుమంది.

తండ్రి దీనవదనం కళ్ళముందే నిలిచి పిండంకోసం చెయ్యిచాచి "ఆకలి" అన్నట్లు తోచింది.

కృష్ణ గుండె కలచివేసినట్లయింది.

అతని కళ్ళ నిండా గిరున నీళ్ళు తిరిగాయ్.

అప్పట్నుంచి అతనికి స్థిమితం లేకుండా అయ్యింది. ఇంత సంపాదించుకొంటూ కన్న తండ్రికి పిండం పెట లేడా?

తండ్రి చివరి క్షణాలు జ్ఞాపకం వచ్చాయి. తనని భుజాలమీద ఎత్తుకుని గారం చేసిన తండ్రి- తనని అల్లారుముద్దుగా పెంచి, ఈ రోజు నాలుగు వేల నెలసరి ఆదాయం సంపాదించగలిగే స్తోమత్తుకి తెచ్చిన తండ్రి!

గతం... ఆయన ఆఖరి క్షణాలు జ్ఞాపకం వచ్చాయి.

హఠాత్తుగా జ్వరపడి, అప్పుడే వాతం కమ్మి చొప్పకట్టలా చాపమీద పడివున్న



రామశర్మ... మృత్యువు ఒడిలో దైన్యంగా వున్నాడు.

మినుకు మినుకు మంటూ కొట్టుకునే దీపం గాలికి రెపరెప లాడినట్లు ఆయనలో ప్రాణం...

కొడుకు చేతిని పట్టుకుని గుండెలమీద పెట్టుకున్నాడు

"నాయనా కృష్ణా! నీకు పెళ్ళి చేసి మనవడ్ని చూసుకుని మరీపోదామనుకున్నాను. కాని భగవంతుడి పిలుపు వచ్చింది. నాయనా! ఈ ఆఖరి క్షణాల్లో నేను నిన్ను కోరేది ఒక్కటే..."

"... ... ... ... ..."

"నేను పాత తరానికి చెందినవాడ్ని. ఏటా నాకు సంవత్సరీకాలు పెట్టటం మర్చిపోక. నా బూడిద, అస్థికలు... కనీసం మూడు నదుల్లో అయినా కలుపు. వింటున్నావా? నాకు... పిత్రు... దే..." ఆయాసం ఎక్కువైంది రామశర్మకి.

వాక్యం పూర్తి కాకుండానే ఆయన కళ్ళు శాశ్వతంగా మూతలు పడిపోయ్యాయి 'హంస' ఎగిరిపోయింది

'నాన్నదంతా చాదస్తం... మూర్ఖత్వం'' అని తరచూ విసుక్కునే కృష్ణకి కూడా ఆ క్షణంలో తండ్రిని చూస్తే ఎంతో బాధ అనిపించింది.

తను బతికి ఉన్నన్నాళ్ళూ తండ్రి కోరిక తీర్చాలి అనుకున్నాడు

అప్పటికే కృష్ణ పూనాలో ఉద్యోగంమీద వున్నాడు. ఆ తరువాత వూళ్ళో పొలాలు వ్యవసాయం అంతా కౌలుకి ఇచ్చి తిరిగి పూనా వెళ్ళాడు.

విన్నటిదాకా అన్నిటికి ''మేరుపర్వతంలా'' తండ్రి వున్నాడు. కాని ఇప్పుడు కృష్ణ ఒంటరివాడు ఆ సంగతి తల్చుకుంటే కృష్ణ గుండె చల్లగా అయ్యేది

కాని ఈ బొంబాయి వచ్చాక అన్ని మర్చి పొయ్యాడు. ఆకలి, దప్పిక కూడా తీర్చుకో లేనంత బిజీ! కంపెనీ వ్యవహారాలు తలమున కలుగా వున్నాయి.

కాని... నిన్న సాయంత్రం హఠాత్తుగా ఏదో అదృశ్య శక్తి వెన్నుతట్టినట్టు జ్ఞాపకం వచ్చింది, తండ్రికి తెల్లారితే సంవత్సరీకాలు పెట్టాలి అని!

అంతే!

అతని గుండె ఆగినంత పని అయ్యింది.

చప్పున రాస్తున్న కలాన్ని ప్యాడులోగుచ్చి తల పట్టుకున్నాడు!

''ఎంత పొరపాటు జరిగిపోయింది! ఇప్పుడెలా? ఈ విషయం రెండు రోజుల ముందు జ్ఞాపకం వస్తే ఎంత బాగుండేది? తనదెంత బుద్ధి తక్కువ? అసలు సంవత్స రీకాలు ఎలా పెట్టాలో తెలియదు. తాడు బొంగరంలేని బ్రహ్మచారి తను. పరిచ యస్తులు లేరు. వూరికి వెళ్ళే సమయం కూడా లేదు! ఇప్పుడెలా?... ఏం చెయ్యాలి? ఒక్క పూట కంటే ఎక్కువ సమయంలేదు. ఇటు చూడబోతే ''పన్నుల అధికారాలు'' సర్‌ప్రైజ్ చెకింగ్ చేశారు?

ప్రాణం పోతున్నా ఆఫీసు ఒదిలేటు లేదు! నెత్తిమీద బాధ్యత! ఇప్పుడెలా?ఏంచెయ్యాలి?''

కృష్ణ తల వేడెక్కి పోతోంది.

అక్కడికి ఒకటి రెండు తెలుగు కుటుం బాలు సేకరించి ఫోన్ చేశాడు కలవలేదు!

చివరి క్షణాల్లో తండ్రి కోరిక!

ప్ర
తీర
''పిం
శాంతి
కోసం
హఠాత్తు
వున్న తరు
ఆ విషయం
పిక్ సెన్సు

కృష్ణకి స...

ఇంటికి వచ్చి రూమ్ తలుపు తెరుస్తూ వుంటే అతనికి మెరుపులా ఒక ఆలోచన తట్టింది

అంతే!

చప్పున ఫోన్ ఎత్తి స్వంత గ్రామానికి ట్రంక్‌కాల్ బుక్ చేశాడు! లైట్‌నింగ్ కాల్ కావటం చేత...అదృష్టంకొద్దీ తొందరగానే అవతల్నుంచి ''శాస్త్రి''గారి గొంతు వినిపిం చింది.


తన సంగతి అంతా వివరంగా శాస్త్రి గారికి చెప్పి...

''శాస్త్రిగారూ! మీరు మొదట్నుంచి మా కుటుంబ పురోహితులు. రేపు ఎలాగైనా ఈ కార్యక్రమం కూడా మీరే ఫోను ద్వారా నాచేత ...ణ కోరికని కాదనలేక పొయ్యాడు.

''రామశర్మ ఎలాంటి మనిషి? సంప్ర దాయమే ఊపిరిగా బతికాడు కదా? కాని... అతని కడుపున ఇలాంటి కొడుకు!? హు... కలికాలం! కలికాలం...'' నొచ్చుకొంటూనే కృష్ణ కోరిక ప్రకారం ఫోనులో తద్దినం పెట్టించడానికి ఒప్పుకున్నాడు శాస్త్రిగారు. అప్పటికిగాని కృష్ణ మనస్సు శాంతించలేదు. తన మతిమరుపుని, తనని తనే నిందించు కున్నాడు!

* * *

ఆ మర్నాడు ఉదయం చీకట్లు విడ కుండానే ఫ్యాక్టరీ గొట్టం కూతవిని నిద్ర మంచంమీంచి లేచాడు కృష్ణ.



## సంధియుగం

శాస్త్రిగారు ప్లాన్ ప్రకారం స్నానం చేసి ధోవతి కట్టుకుని "స్టౌ" మీద చిన్న గిన్నెతో అన్నం వండాడు.

ఉదయం ఎనిమిది గంటలు దాటుతుంటే వున్నంతలో అన్నీ సిద్ధం చేసుకుని 'లైట్నింగ్ కాల్' బుక్ చేశాడు!

పదినిమిషాల్లో కాల్ కల్సింది.

కాని రాత్రిలా ఈసారి శాస్త్రిగారి గొంతు వినిపించలేదు.

ఆయన బావమరిది ముక్తసరిగా రెండే రెండు మాటలు మాట్లాడాడు!

"తెల్లవారు ఝామున మూడు గంటల ప్రాంతంలో శాస్త్రిగారు స్వర్గస్థులయ్యారని" విషాదంగా చెప్పి ఫోన్ క్రెడిల్ చేశాడు

కృష్ణ నివ్వెర పొయ్యాడు! అతని ఆపాదమస్తకం ఒణికింది. షాక్ తిన్నట్టు కొద్ది క్షణాలసేపు కొయ్యబారి పోయాడు!

"అరె! ఏమిటి ఇంత హఠాత్మరణం! రాత్రి ఒంటిగంట తరువాత నాతో మాట్లాడాడు కదా? కనీసం అనారోగ్యం అని కూడా చెప్పలేదే? ఇంతలో ఏమైంది? మృత్యువు అలా ఎలా ముంచింది?" అబ్బుర పడుతూ నిస్తత్తువగా కుర్చీలో కూలబడ్డాడు కృష్ణ!

* * *

కాని —

శాస్త్రిగారి చావుకి పరోక్షంగా తనే కారణం అన్న సంగతి కృష్ణ గ్రహించలేక పోయాడు!

రాత్రి —

కృష్ణ ... "ఫోను ద్వారా తండ్రి సంవత్సరీకాలు జరిపించాలి..." అని అడిగి నప్పుడే శాస్త్రిగారి గుండె దిగజారి పోయింది.

కాని ...


శాస్త్రిగారికి ఆ వెంటనే తన ఒక్కగానొక్క కొడుకు శంకర శాస్త్రి కలకత్తాలో ఉద్యోగం చేస్తున్న సంగతి జ్ఞాపకం వచ్చి మనసు చెదిరింది.

"అయితే ... నేను చచ్చిపోతే... రేపు... ఆ శంకిగాడు కూడా ఈ కిష్టిగాడిలాగే ... ... ... ..."


అంతే!

మరునిమిషం శాస్త్రిగారి గుండె ఆగిపోయింది!

Lady Chum
WASHING MACHINE
లేడీచమ్ వాషింగ్ మిషీన్
గంటల తరబడి ఉతుకు
పనిని నిమిషాల్లో చేస్తుంది.
• "క్రాంప్టన్" అమెరికన్ యూనివర్సల్ మోటార్
• సైడ్ ఇంపెల్లర్
2 సంవత్సరాల గ్యారంటీ



Lady Chum
WASHING MACHINE
లేడీచమ్ వాషింగ్ మిషీన్
గంటల తరబడి ఉతుకు
పనిని నిమిషాల్లో చేస్తుంది.
• "క్రాంప్టన్" అమెరికన్ యూనివర్సల్ మోటార్
• సైడ్ ఇంపెల్లర్
2 సంవత్సరాల గ్యారంటీ



సంయుక్త రామమందిరం సందు
గవర్నర్ పేట
విజయవాడ-520002

RAJKAMALS
(గృహోపకరణములకు పెట్టింది పేరు)
జైహింద్ టాకీసు రోడ్, బకింగ్‌హామ్‌పేట పోస్టాఫీస్ దగ్గర,
విజయవాడ-2.
ఫోన్స్: ఆఫీసు: 63959, రసి: 73516.